

పట్టభద్రుల ఓటు నమోదుకు సహాయ కేంద్రం ప్రారంభం

సర్వోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):

సూర్యాపేట పట్టణంలోని 15వ వార్డులో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సహాయ కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు.

మిగతా 2 లో



శుక్రవారం 23 అక్టోబర్ 2026 పేజీలు:13



ధర్మమ్మ సేవలో పోచంపల్లి.. పల్లెపల్లెలో భక్తి వైభవం!



భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):

పట్టణ కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలను ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. శరన్నవ రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు, కుంకుమార్చనలు నిర్వహించడంతో ఆయా ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

మిగతా 2 లో

జాతీయస్థాయి రగ్బీ పోటీలకు వెల్లంకి విద్యార్థులు ఎంపిక



రామన్నపేట అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)

మండలంలోని వెల్లంకి పీఎం శ్రీ ఉన్నత పాఠశాలకు చెందిన వి .ఉషశ్రీ అండర్ 14 విభాగంలో, ఎన్ భార్గవి అండర్ 17 విభాగంలో జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 16వ తేదీన సరూర్నగర్ విక్టోరియా మెమోరియల్ గ్రౌండ్లో జరిగిన స్టేట్ మీట్లో వీరు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు .ఈనెల 23 నుండి న్యూఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున ఆడనున్నారు.

నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి:

- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





నల్లగొండ జిల్లా అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నకిరేకల్లోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి, వైద్య సేవలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఓపీ రిజిస్టర్‌ను తనిఖీ చేసి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శోభతో పాటు ఇతర వైద్యులు, నర్సింగ్ సిబ్బందిని విధుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2 లో

నిరుపేదల ఆకలి తీర్చిన ప్రజా వీరుడు పండుగ సాయన్న



- నిజాం నిరంకుశ పాలనకు,భూస్వామ్య దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం

- కలెక్టరేట్‌లో ఘనంగా 174వ జయంతి వేడుకలు



సూర్యాపేట కలెక్టరేట్ అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):

నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య వ్యవస్థ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి, నిరుపేదల ఆకలి తీర్చిన ప్రజా వీరుడు పండుగ సాయన్న అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కొనియాడారు.

మిగతా 2 లో

నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది హాజరు, ఫార్మసీ, అత్యవసర చికిత్స విభాగం, ప్రసూతి గది, స్టోర్ రూమ్, గైనకాలజీ వార్డులను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు సకాలంలో హాజరుకావాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, వైద్యులు అందిస్తున్న సేవలు, ఆసుపత్రిలో సౌకర్యాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఆసుపత్రిలో పారిశుద్ధ్య సమస్యలను అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించినట్లు ఆయన తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, తగినంత వెలుతురు, నీటి సరఫరా ఉండేలా చూడాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని, వినియోగించిన సిరంజీలు, వైద్య వ్యర్థాలను నిబంధనల ప్రకారం సురక్షితంగా తొలగించాలని ఆదేశించారు.అనంతరం ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సాధారణ ప్రసవాలు, శస్త్రచికిత్స ద్వారా జరిగే ప్రసవాల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన చికిత్స అందించడంతో పాటు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సమర్థంగా వినియోగించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

నిరుపేదల ఆకలి తీర్చిన ప్రజా వీరుడు పండుగ సాయన్న

మొదటిపేజీ తరువాయి

గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పండుగ సాయన్న 174వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పండుగ సాయన్నను తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పిలుస్తారని తెలిపారు. నిజాం పాలనలోని నిరంకుశత్వానికి, ధనవంతులు, భూస్వాముల ఆధిపత్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి అణగారిన వర్గాల పక్షాన నిలిచారని పేర్కొన్నారు.పాలకుల ధాన్యాగారాల నుంచి ధాన్యాన్ని తీసుకువచ్చి పేదలకు పంచిపెడుతూ వారి ఆకలి తీర్చేందుకు కృషి చేశారని వివరించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో జన్మించిన పండుగ సాయన్న చిన్నతనం నుంచే దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్,జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్‌రాజ్,బీసీ సంక్షేమ అధికారి విశాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, డీసీఓ శ్రీరామ్‌తో పాటు పలువురు బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పట్టభద్రుల ఓటు నమోదుకు సహాయ కేంద్రం ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

15వ వార్డు కౌన్సిలర్ పిల్లల భవాని రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత ప్రారంభించారు.ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు, దరఖాస్తుల నమోదుకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఇలాంటి కేంద్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఉమ్మడి ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ విజయానికి పట్టభద్రులు ఐక్యంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వార్డు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



దుర్గమ్మ సేవలో పోచంపల్లి.. పల్లెపల్లెలో భక్తి వైభవం!

మొదటిపేజీ తరువాయి

భక్తుల జయజయధ్వానాలు, మంగళహారతులతో ఆలయాలు, పూజా మండపాలు భక్తి పారవశ్యంలో మునిగిపోయాయి. ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మిక చింతన, ఐకమత్యం, సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలిచాయి.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించారు.



పట్టభద్రుల ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

త్రిపురారం అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)



మండల కేంద్రంలోని కంపసాగర్ గ్రామంలో నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహనా కార్యక్రమం లో పాల్గొన్న త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలంపల్లి జానయ్య, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి, మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, సీనియర్ నాయకులు గొపగాని శ్రీనివాస్, మాజీ పాక్స్ చైర్మన్ అనుముల అనంత రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మా రెడ్డి, రంగా రెడ్డి, హుస్సేన్, పిబి రవి, అవిరెండ్ల వీరయ్య, డ్రిప్ వెంకట్ రెడ్డి, సర్పంచ్ కొండా రమాదేవి భాస్కర్, వార్డు మెంబర్స్ మీసాల సైదులు, అవిరెండ్ల రవి, మైనం సైదులు, కలకొండ శ్రీను, అవిరెండ్ల శివ, అవిరెండ్ల వెంకయ్య, బొజ్జ సోమయ్య, బందరపు యాదగిరి, యల్లావుల కృష్ణ, శ్రీను, అవిరెండ్ల జానయ్య, అవిరెండ్ల అశోక్, పరంగి నాగరాజు, ఇరిగి సైదులు, ప్రభాకర్, మైనం యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో మృతుని కుటుంబానికి పదివేలు ఆర్థిక సహాయం అందజేత

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి

వేములపల్లి అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):-



వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన యాడవెల్లి రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరం. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎన్ఎస్ బి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి గారు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ ?10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ, తమ సానుభూతిని వ్యక్తం చేశారు.మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమం లో కెవిపియస్ రాష్ట్ర నాయకులు రెముడాల పరుశరాములు,రెముడాల బిక్షం, శ్రీకాంత్, తిరుమలేష్, అరవింద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జేరిపోతుల యాదగిరి పలువురు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ప్రత్యేక పూజలు

దేవరకొండ, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి) :





దసరా శరన్నవరాత్రుల సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పట్టణంలోని 16వ వార్డులో ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయంలో దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 9వ వార్డులో ప్రతిష్ఠించిన అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని, రైతులు, కూలీలు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలని అమ్మవారిని ప్రార్థించారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పున్న వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నరసింహ, హనుమంతు వెంకటేష్ గౌడ్, మారుపాకుల సురేష్ గౌడ్, వాంకునావత్ బిక్కు నాయక్, మద్దిమడుగు రామస్వామి, గుద్దేటి మాదవి సత్యం, నల్లగాసు వీరయ్య, బొడ్డుపల్లి వరసాలా, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరులకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఘన నివాళులు

దేవరకొండ, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి) :

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 22న పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరులకు నివాళులర్పించి, జోహార్లు అర్పించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. 1959 అక్టోబర్ 21న లద్దాఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా దళాలతో జరిగిన ఘర్షణలో ప్రాణాలు కోల్పోయిన పది మంది భారతీయ పోలీసు జవాన్ల త్యాగాలకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణాలర్పించిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, పందిరి జ్యోతి, పందిరి వెంకన్న, జయలక్ష్మి, సాయి, ఎస్‌బీఐ సీనయ్య, శివ, ఆకాష్, సన్నీ, శ్రీకాంత్, సబీర్, స్నేహాల్‌తో పాటు క్రీడాకారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి ఘనంగా ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు

ఘనంగా దర్గా హజ్రత్ సిరాజ్ ఉద్దిన్ ఔలియ ఖాద్రీ గంధం ఊరేగింపు

భువనగిరి,అక్టోబర్ 22(ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణంలోని స్థానిక మెమన్,గంజ్ మస్జిద్ ఆవరణ లొ గల దర్గా హజరత్ సిరాజ్ ఉద్దీన్ ఔలియా ఖాద్రీ,ఉర్సు ఉత్సవాలు దర్గా ముత వల్లి అమీన్ మెమన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది సాయంత్రం 6,గంటలకు ప్రత్యేక ప్రార్థనలు భక్తి శ్రద్ధ లతో నాతె షరీఫ్,పఠిస్తు గంధం ఊరేగింపు భక్తుల, నడుమ బయలు దేరి దర్గా లొ ప్రవేశించింది.అనంతరం దర్గా వద్ద పూల చాదర్, సమర్పించి ప్రత్యేక ప్రార్థననలు నిర్వహించడం జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దర్గా కమెటి సభ్యులు హనీఫ్ మెమన్ మొహమ్మద్ సజ్జాద్ మైమన్ ఖాజా బషీరోద్దీన్ యూసుఫ్ సేట్ ఇబ్రహీం బియబాని అఫ్జల్ బియా బాని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షరీఫ్ భాయ్,మొయిన్ నజీర్,వక్స్ ప్రొటెక్షన్ కమిటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఉపాధ్యక్షులు ఇస్తియాక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణా రాబిన్ హుడ్ పండుగ సాయన్నను యువత ఆదర్శంగా తీసుకోవాలి..!

సాయన్న విగ్రహాన్ని ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి

- బీసీ జేఏసీ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్



తెలంగాణ రాబిన్ హుడ్ గా పేరుగాంచిన పండుగ సాయన్న ముదిరాజ్ ఆనాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఒక సరికొత్త బహుజన రాజ్యం స్థాపించడానికి తీవ్ర ప్రయత్నం చేశాడని బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు.మిర్యాలగూడ పట్టణంలోని అమర వీరుల స్తూపం వద్ద గురువారం సాయన్న 174 వ, జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాయన్న మహబూబ్ నగర్ జిల్లాలో ఒక సామాన్య ముదిరాజ్ కుటుంబంలో జన్మించాడని అతను మంచి పరాక్రమవంతుడు, బలశాలి అని అన్నారు. అతను పేద ప్రజల పక్షాన నిలబడి ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేశాడన్నారు. ఆ రోజుల్లో పెత్తందారులు,దేశ్ ముక్, కరణం పటేల్,భూస్వాములు స్వైర విహారం చేస్తూన్న తరుణంలో సాయన్న ఒక దళాన్ని ఏర్పాటు చేసుకొని సొంతంగా ఆయుధాలు తయారు చేయడం నేర్చుకున్నాడని అటు పిమ్మట ధనవంతులను,భూస్వాములను,సంపన్నుల ఇళ్ల పైన దాడి చేసి గోదాములు పగలగొట్టి ధాన్యం బస్తాలు బయటకు తెచ్చి పేదలకు పంచేవాడని ఆ క్రమంలో పేద ప్రజలకు దేవుడయ్యారని అన్నారు. బడుగు బలహీన వర్గాలు అందరినీ ఏకం చేసి వారిని చైతన్య పరచుటలో విజయం సాధించాడని అన్నారు.ఓర్వలేని కొందరు భూస్వాములు అతనిని బంధీపోటు దారుడని ముద్ర వేసి చంపేసారన్నారు. ఇప్పటికైనా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పండుగ సాయన్న ముదిరాజ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటుచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలందరూ ఏకమై ఐక్యమత్యమై ఒకతాటిపైకి వచ్చి మన హక్కులను మన రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. ముఖ్యంగా పండుగ సాయన్న ముదిరాజ్ ఆశయ సాధన కొరకు యువత ప్రతి ఒక్కరు నడుం బిగించి కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో వికలాంగుల తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి యం డీ అహ్మద్ ఖాన్, ధర్మానాయక్, నక్క వెంకటేష్ ముదిరాజ్, సందీప్, సునీల్ క్రాంతి,విజయ్, లవన్ కుమార్,దుర్గాప్రసాద్ శ్రీనివాస్, అశోక్,కృష్ణ, వంశీ జస్వంత్, నాగరాజ్, విజయ,మౌనిక, స్వాతి,రాధిక, శ్వేత,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రూ.200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నకిరేకల్ మండలం కడపర్తి గ్రామ శివారులో రూ.200 కోట్ల భారీ వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో చర్చించారు. పాఠశాల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులతో కూడిన ఆధునిక విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పాఠశాల నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



గురువుకు ఘన సన్మానం.. శిష్యుల గురుభక్తికి నీరాజనం

జిల్లా స్థాయి ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బూడిద శ్రీనివాస్‌కు ఆత్మీయ అభినందన సభ

ఆలేరు లక్ష్మీ గార్డెన్‌లో ఘనంగా సత్కరించిన అమ్మనబోలు 2002--2003 పదో తరగతి పూర్వ విద్యార్థులు

పూర్వ గురువుల సమక్షంలో ఆత్మీయ వేడుక.. గురువు--శిష్యుల అనుబంధానికి నిదర్శనం

ఆలేరు, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):

ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో సేవలందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న గురువులను గౌరవించుకోవడం సమాజానికి గర్వకారణం. ఈ స్ఫూర్తిని చాటిచెప్పేలా యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ అవార్డు అందుకున్న బూడిద శ్రీనివాస్‌ను అమ్మనబోలు గ్రామానికి చెందిన 2002--2003 విద్యా సంవత్సరపు పదో తరగతి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఆలేరులోని లక్ష్మీ గార్డెన్‌లో ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి తమ గురువుపై ఉన్న గౌరవం, అభిమానాన్ని చాటుకున్నారు.

గురువు సేవలకు గుర్తింపుగా ఆత్మీయ సత్కారం

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టంగుటూరులో సీనియర్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్‌గా విధులు నిర్వహిస్తున్న బూడిద శ్రీనివాస్ జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం పట్ల పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి మార్గదర్శకత్వం అందించిన గురువును గౌరవించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.

విద్యార్థుల జీవితాల్లో గురువుల పాత్ర అమూల్యం

విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేసేది ఉపాధ్యాయులేనని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. గురువులు అందించే విద్య, మార్గదర్శకత్వం విద్యార్థుల జీవితాల్లో చెరగని ముద్ర వేస్తాయని తెలిపారు. విద్యాభ్యాసం పూర్తయి ఎన్నో సంవత్సరాలు గడిచినా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువును గుర్తుంచుకుని, ఆయన సాధించిన విజయాన్ని తమ విజయంగా భావిస్తూ సన్మానించడం గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు.ఉపాధ్యాయ అవార్డు అందుకున్న బూడిద శ్రీనివాస్ తమకు గర్వకారణంగా నిలిచారని, ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి గౌరవించడం ద్వారా విద్యారంగంలో మరింత స్ఫూర్తి, ప్రోత్సాహం కలుగుతాయని అన్నారు.పూర్వ గురువుల సమక్షంలో.. ఆత్మీయ వేడుక ఈ కార్యక్రమంలో పూర్వ గురువులు సిఎచ్ వెంకటచలం, అంబాజీ పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తమ గురువుల సమక్షంలో పూర్వ విద్యార్థులు మరో గురువును సన్మానించడం గురువు--శిష్యుల మధ్య ఉన్న అనుబంధానికి నిదర్శనంగా నిలిచింది.పూర్వ విద్యార్థులు గొర్ల సిరియాల, గనగాని పద్మ, బీస కృష్ణంరాజు, ఆలేటి నరేష్, బి. పరమేశ్, కే. కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని బూడిద శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.



గురువు సాధించిన గౌరవం.. శిష్యులు అందించిన సన్మానం!

చదువు చెప్పిన గురువును జీవితాంతం గుర్తుంచుకోవడం, ఆయన సేవలను గౌరవించడం ప్రతి విద్యార్థికి ఆదర్శమని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ఆత్మీయత, ఆనందం, గురుభక్తి నిండిన ఈ సన్మాన కార్యక్రమం పూర్వ విద్యార్థుల మధ్య స్నేహబంధాలను మరింత బలోపేతం చేసింది. గురువు పట్ల తమకున్న కృతజ్ఞతను ఘనంగా చాటుకున్న అమ్మనబోలు పూర్వ విద్యార్థుల ప్రయత్నం పలువురి ప్రశంసలు అందుకుంది.

తెలంగాణలో కరువు మండలాలను ప్రకటించాలి

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలి

ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి మట్టపల్లి అంజయ్య డిమాండ్

అనంతగిరి(ప్రజా జ్యోతి) అక్టోబర్ 22

తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభావిత ప్రాంతాలను తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించి, రైతులకు కరువు సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు కనీసం రూ. 25 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి మట్టపల్లి అంజయ్య కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం, బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడకపోవడం వంటి కారణాలతో ఈ ఏడాది తెలంగాణలో సాధారణం కంటే సుమారు 23 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 320 మండలాల పరిధిలోని 12,760 గ్రామాల్లో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. వీటిలో 11,479 గ్రామాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవడంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, బోర్లు, బావులు ఎండిపోవడంతో వ్యవసాయానికి, తాగునీటికి తీవ్ర కొరత ఏర్పడిందని తెలిపారు. రైతులు పంటలకు నీరు అందించలేక ఇబ్బందులు పడుతుండగా, వ్యవసాయ పనులు లేక రైతు కూలీలు ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. ఇంతటి క్లిష్ట పరిస్థితులు నెలకొన్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు తగిన కరువు సహాయక చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరమని విమర్శించారు.మరోవైపు రోజుకు మూడు నుంచి ఐదు గంటల వరకు విద్యుత్ కోతలు విధిస్తుండటంతో రైతులు పంటలకు నీరు అందించలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికే అప్పులు, పెట్టుబడి ఖర్చులతో సతమతమవుతున్న రైతులపై విద్యుత్ కోతలు, సాగునీటి కొరత మరింత భారాన్ని మోపుతున్నాయని పేర్కొన్నారు. పెట్టుబడి వ్యయం పెరిగి, దిగుబడులు తగ్గడంతో రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కరువు ప్రభావిత ప్రాంతాలను గుర్తించి, సంబంధిత మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంట నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించి, నష్టపోయిన రైతులకు ఎకరాకు కనీసం రూ. 25 వేల చొప్పున పరిహారం అందించాలని కోరారు. రైతు కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించడంతో పాటు పశువులకు పశుగ్రాసం, ప్రజలకు తాగునీరు అందించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే విద్యుత్ కోతలను తక్షణమే నివారించి వ్యవసాయానికి రోజుకు తొమ్మిది గంటల పాటు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతుల పంట రుణాలను వడ్డీ రహితంగా రీషెడ్యూల్ చేయడంతో పాటు రుణాల వసూళ్లను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతులు, రైతు కూలీల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని మట్టపల్లి అంజయ్య విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చకపోతే అఖిల భారత రైతు కూలీ సంఘం



(ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

రూ.1.25 కోట్లతో పేరూరు సోమేశ్వర స్వామి

ఆలయ గోపురాల నిర్మాణం

- ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



హాలియా,అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)

పేరూరు శ్రీ స్వయంభూ సోమేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. ఆలయంలో రెండు రాజ గోపురాలు,విమాన గోపుర నిర్మాణాల కోసం రూ. 1.25 కోట్లతో చేపట్టనున్న పనులకు గురువారం వైభవంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించి, శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు,వేదాశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చారిత్రక ప్రాశస్త్యం కలిగిన పేరూరు సోమేశ్వర స్వామి దేవాలయంలో గోపుర నిర్మాణాల ద్వారా ఆలయ ప్రాచీన వైభవాన్ని మరింత ఇనుమడిం పజేయనున్నట్లు తెలిపారు.రూ. 1.25 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రెండు రాజగోపురాలు, విమాన గోపుర నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేయాలని దేవాదాయ శాఖ అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పురాతన దేవాలయాల పరిరక్షణ, పునర్నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల



చంద్రారెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్,రావుల చిన్న బిక్షం, వెంపటి శ్రీనివాస్ డైరెక్టర్ గౌస్ దేవాదాయ శాఖ నల్లగొండ అసిస్టెంట్ కమిషనర్ కే. భాస్కర్,ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, కొందూరు శోభన్ బాబు,కార్యనిర్వహణాధికారి ఇంద్రసేనారెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు,ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ఆలేరు అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆరో వార్డు బహుదూర్ లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన దొంతుల పరశు రాములు కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షమయ్యగౌడ్ యువసేన సహకారంతో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాయపురం నరసింహులు, ఆలేరు పట్టణ సెక్రెటరీ జనరల్ కుండే సంపత్, నాయకులు ఎల్లేష్, మహేష్ ,రాములు, శ్రీశైలం హరికృష్ణ ,గురేమియా, చందు ,సంతోష్ ,సరేష్, హరికృష్ణ ,సత్తయ్య, విష్ణు ,సందీప్ తదితరులు ఉన్నారు.



నడిగూడెం--కాగిత రామచంద్రపురం రహదారిపై ప్రమాదకరంగా మారిన గుంట!

- ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించాలి

రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు..

తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

నడిగూడెం, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి:

మండల కేంద్రమైన నడిగూడెం నుంచి కాగిత రామచంద్రపురం గ్రామానికి వెళ్లే రహదారిపై ఏర్పడిన గుంట వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. వాహనాల రాకపోకలతో రోజురోజుకూ గుంట పెద్దదవుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రద్దీగా ఉండే ఈ మార్గంలో గుంట కారణంగా ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ రహదారి గుండా రామచంద్రపురం, సిరిపురం, వల్లపురం, నారాయణపురం, కరివిరాల, చెన్నకేశవపురం తదితర గ్రామాలకు నిత్యం అనేక వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఖమ్మం, పాలేరు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు సైతం ఈ మార్గాన్ని వినియోగిస్తుంటారు. రహదారిపై గుంట పెద్దదవుతుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రహదారిపై ఏర్పడిన గుంటకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదాలు చోటుచేసుకోకముందే అధికారులు చర్యలు తీసుకొని రహదారిని బాగు చేయాలని, ప్రయాణికులకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



గురుకులాల స్ఫూర్తిని కొనసాగిస్తున్న స్వేరో నెట్వర్క్

- ఎస్. ఆర్ శంకరన్ ను స్మరించుకుంటూ ఘనంగా స్వేరో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పేద విద్యార్థుల ఉన్నతికి "అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం" లక్ష్యంగా కృషి...



తుంగతుర్తి, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి):

ఐఏఎస్ అధికారిగా ఉంటూ నాటి ప్రభుత్వ సహకారంతో గురుకులాల స్థాపనకు కృషిచేసి ఎంతోమంది పేద విద్యార్థుల ఉన్నతికి బాటలు వేసిన ఎస్.ఆర్ శంకరన్ జయంతి ని పురస్కరించుకొని గురుకులాల మాజీ కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ (వాలంటరీ అడిషనల్ డీజీపీ) నేతృత్వంలో స్థాపించిన స్వేరోస్ డే ఆవిర్భావ వేడుకలను గురువారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సీనియర్ స్వేరో నాయకులు కొండగడుపుల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ నరసయ్య మాట్లాడుతూ... ఐఏఎస్ అధికారిగా ఉంటూ ఎంతో మంది పేద విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి పేదరికం నుంచి ఎన్నో కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి ఎస్ఆర్ శంకరన్ అని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా గురుకులాల మాజీ కార్యదర్శి రిటైర్డ్ ఐపిఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో నెట్వర్క్ ను స్థాపించి అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం అనే నాలుగు



ప్రధాన నినాదాలతో స్వేరో సంస్థ పేద బిడ్డల జీవితాలను ప్రపంచానికి కేంద్ర బిందువుగా నిలబెట్టాలని లక్ష్యంతో పనిచేస్తున్నారని అన్నారు. పేద బిడ్డలకు ఉన్నత విద్య అందించాలని లక్ష్యంతో ఎస్.ఆర్ శంకరన్ స్థాపించిన గురుకులాల స్ఫూర్తిని కొనసాగిస్తూనే డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ "స్వేరోస్ డే" ను నామకరణం చేశారని గుర్తు చేశారు. మలావత్ పూర్ణ, ఆనంద్ లను ఎవరెస్టు శిఖరం ఎక్కించి "మేము ఎవరి కంటే తక్కువ కాదు"అని స్వేరోలు నిరూపించారని తెలిపారు. డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రేరణతో నేడు స్వేరోలు అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరో నాయకులు కొండగడుపుల నవీన్, గుండగాని మహేష్, చింతకుంట్ల పరమేష్, పసుపులేటి చింటూ, గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై అవగాహన గ్రామసభ - సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి

నాగారం అక్టోబర్ 22 ప్రజా జ్యోతి.



ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు, గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫణిగిరి గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి సూచించారు. గురువారం ఫణిగిరి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన ఎల్‌నినో ప్రభావంపై అవగాహన గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్ర సావిత్రి మాట్లాడుతూ.. రాబోయే యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు మెట్ట పంటలు, ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నీటి కొరత తలెత్తకుండా గ్రామ ప్రజలందరూ నీటిని పొదుపుగా వినియోగించాలని, విద్యుత్‌ను కూడా వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అలాగే భూగర్భ జలాల పెంపుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేసి భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో వీబీజీ రామ్‌జీ పథకంలో భాగంగా జలసిరి పనులను వేగవంతంగా చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. నీటి వనరుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఎల్‌నినో ప్రభావం వల్ల వ్యవసాయం, నీటి లభ్యతపై పడే ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామసభలో చర్చించారు. రైతులు పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలోతుంగతుర్తి డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ పానుగంటి నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వి. సురేష్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు, గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

-- మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

- అభివృద్ధి పనులపై ప్రత్యేక పర్యవేక్షణ

- నిర్ణిత వ్యవధిలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశం





హాలియా,అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)

మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధికారులకు సూచించారు.గురువారం పట్టణంలోని 7వ, 8వ వార్డుల్లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పనుల పురోగతిని సమీక్షించి, నిర్మాణానికి ఉపయోగిస్తున్న సామగ్రి నాణ్యతను తనిఖీ చేశారు.ప్రజాధనం వృథా కాకుండా,రోడ్లు దీర్ఘకాలం మన్నికగా ఉండేలా నిర్దేశిత ప్రమాణాలను పాటించాలని సూచించారు.రోడ్ల నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, అవసరమైన చోట్ల నీటి పారుదల వ్యవస్థను కూడా పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు తెలిపారు. కాంట్రాక్టర్లు నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.పట్టణంలో రహదారులు, పారిశుద్ధ్యం,తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట కౌన్సిలర్ సలహాదారులు మజాహర్ మొహినుద్దీన్,స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.

నీటి వృదాను అరికట్టాలి: మండల వ్యవసాయ అధికారి..

నూతనకల్, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):

ఆధునిక నీటిపారుదల పద్ధతులను అవలంబించి నీటి వృధాను అరికట్టేందుకు రైతులు కృషి చేయాలని మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్ సూచించారు.. గురువారం మండల పరిధిలోనీ దిర్శనపల్లి రైతు వేదికలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని రైతుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు భూసార పరిరక్షణ, నీటి సంరక్షణ, ఎరువుల వినియోగం, సుస్థిర వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. భవిష్యత్ తరాలకు భూమి సారవంతంగా ఉండేలా రైతులు ప్రకృతి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. రాబోయే ఈ యాసంగి సీజన్ లో అధిక నీటిని వినియోగించే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగలిగే పెసర, మినుములు, అలసంద, వేరుశనగ వంటి పంటలను సాగు చేయాలని కోరారు.. నీటి వృధాను అరికట్టేందుకు తుంపర్ల సేద్యం, బిందు సేద్యం వంటి ఆధునిక నీటిపారుదల పద్ధతులను అవలంబించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులు వెంకన్న, సంపత్ రెడ్డి, సతీష్, రాజేష్, వెంకట్ రెడ్డి, యాదగిరి, నారాయణ, లింగయ్య, పరమేష్, రాజు, నెహ్రూ తదితర రైతులు పాల్గొన్నారు.





సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

చింతలపాలెం, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):



చింతలపాలెం మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం గ్రామ సర్పంచ్ కందుల రామకోటి రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుం టున్నామని పేర్కొన్నారు. గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని సర్పంచ్ కందుల రామకోటి రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మోర్తాల వెంకట్ రెడ్డి, సీపీఎం నాయకులు జంగాల పుల్లయ్య, యర్రబోలు రామిరెడ్డి, షేక్ మస్తాన్, షేక్ మక్బుల్ పాషా, భూ లక్ష్మీ, యర్రబోలు అంకిరెడ్డి, రియాజ్, శంబిరెడ్డి, షేక్ జానీ, శ్రీను, కందుల ముక్కంటి రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగడిపేట ప్రీమియర్ లీగ్ విజేతకు రూ.40 వేల ప్రథమ బహుమతి అందజేత

దేవరకొండ, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి) :



పీఏ పల్లి మండలం అంగడిపేటలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన జట్టుకు బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ రూ.40,000 నగదు బహుమతితో పాటు షీల్డ్‌ను అందజేశారు. మండల స్థాయి బీఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా విజేత జట్టుకు ప్రథమ బహుమతి అందించారు.ఈ కార్యక్రమంలో అజ్మాపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ, ఘనపురం శంకర్, వార్డు సభ్యులు సైదులు, నోముల యాదగిరి, జాగ్రూ బావోజీ, భీమా నాయక్, కొండలు, శివ, టోర్నమెంట్ నిర్వాహకులు, ఇతరులు పాల్గొన్నారు.



బండారు దత్తాత్రేయను కలిసిన శంకర్

ఆలేరు అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన కిసాన్ మోర్చా జిల్లా మీడియా కన్వీనర్ కంతుల శంకర్ గురువారం అలాయి బలై కార్యక్రమంలో బండారి దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్ప గుచ్ఛం అందించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఐక్యత సోదరా భావాన్ని ప్రోత్సహించడం కుల మత రాజకీయ వేదాలు పక్కన పెట్టి అందరూ ఆప్యాయంగా కలుసుకోవడం అలాయ్ బలై అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి సంపత్, బిజెపి జిల్లా కౌన్సిలర్ నెంబర్ నరేందర్ భాను గణేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకార శంఖారావ సభకు సన్నాహాలు

24న జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

ఆత్మకూర్ ఎం అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)

ఈ నెల 24న శనివారం సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న స్వర్ణకార శంఖారావ సభ విజయవంతం కోసం రాష్ట్ర, జిల్లా స్వర్ణకార సంఘం నాయకులు మోత్కూరు మండల స్వర్ణకార సంఘం సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా సభకు సంబంధించిన కరపత్రాలు, వాహనాల స్టిక్కర్లను మండల సంఘం అధ్యక్షుడు అక్కెనపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లోజు శివకుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బోతోజు విద్యాధర్, నర్సింహాచారి, కొల్లోజు రఘు తదితరులు పాల్గొన్నారు.



కొంగరి భాస్కర్ ఆశయాలే స్ఫూర్తి..

ఖాతాదారుల విశ్వాసమే మా బలం.. రూ.1000 కోట్ల వ్యాపారమే లక్ష్యం!

ఘనంగా పోచంపల్లి బ్యాంక్ 29వ వార్షికోత్సవం

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):

ఖాతాదారుల నమ్మకాన్ని పునాదిగా చేసుకొని పోచంపల్లి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. పట్టణ కేంద్రంలోని బ్యాంకు కార్యాలయంలో 29వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ.. బ్యాంకు వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ కొంగరి భాస్కర్ ఆశయాలకు అనుగుణంగా బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ, బ్యాంకు అభివృద్ధికి పాలకవర్గం, సిబ్బంది సమష్టిగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.బ్యాంకు సీఈఓ సీత శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుతం బ్యాంకు వ్యాపారం రూ.683.96 కోట్లకు చేరుకోవడం ఖాతాదారుల విశ్వాసానికి నిదర్శనమన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ, ఖాతాదారుల సహకారంతో త్వరలోనే రూ.1,000 కోట్ల వ్యాపార లక్ష్యాన్ని చేరుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత



వార్షికోత్సవం సందర్భంగా మానవీయతకు ప్రతీకగా బ్యాంకులో సేవింగ్స్ ఖాతా కలిగి ఉండి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన బల్ల వెంకటేశం కుటుంబానికి అండగా నిలిచారు. న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ సౌజన్యంతో మంజూరైన రూ.లక్ష ప్రమాద బీమా మొత్తాన్ని మృతుడి వారసులకు చైర్మన్ తడక రమేష్ అందజేశారు. ఆపద సమయంలో బాధితయూ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో



బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఏలె హరిశంకర్, సూరపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, బిట్టు భాస్కర్, మక్తాల నర్సింహ, చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస శాస్త్రి, ఏజీఎం రాచకొండ మధుసూదన్, సీనియర్ మేనేజర్లు మల్లికార్జునరావు, రచ్చ శ్రీనివాస్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, వాటాదారులు పాల్గొన్నారు.

హాలియా మార్కెట్ చైర్మన్‌గా బూరుగు ముత్యాలకు అవకాశం కల్పించాలి

- జానారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు

హాలియా,అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):



హాలియా మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బూరుగు ముత్యాలను ఎంపిక చేయాలని కోరుతూ అనుముల మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్‌లో మాజీ సీఎల్పీ నేత,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా హాలియా మార్కెట్ చైర్మన్ పదవిని బూరుగు ముత్యాలకు కేటాయించాలని గ్రామ నాయకులు కోరారు.కాంగ్రెస్ పార్టీ కోసం దీర్ఘకాలంగా సేవలందిస్తున్న సీనియర్ నాయకులకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పించాలని జానారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన అర్హులైన ఇతర నాయకులకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవుల్లో అవకాశం కల్పించాలని విన్నవించారు.పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు పదవుల్లో సముచిత ప్రాధాన్యత ఇవ్వడం వల్ల వారిలో మరింత ఉత్సాహం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.తమ విజ్ఞప్తిని పరిశీలించి తగిన న్యాయం చేయాలని ఈ సందర్భంగా జానారెడ్డిని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో అనుముల మండల వార్డు మెంబర్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పునూరి వసంతం,పంగ రవి,నర్సింగ్ సైదులు,గార్లపాటి ప్రసాద్, ఐతబోయిన రవి,కులుకులపల్లి సాంబయ్య,మధ్యల దావీదు, బూరుగు వెంకటేశ్వర్లు, కులుకులపల్లి కృష్ణయ్య,ఉప్పరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్కీడ్రా లో బుల్లెట్ బైక్ గెలుచుకున్న విజిత

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ సెంటర్ లో శ్రీదుర్గామాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రోత్సవాల ఐదవ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రాత్రి జరిగిన లక్కీ డ్రా లో పొట్లపహాడ్ గ్రామానికి చెందిన మేకపోతుల విజిత బుల్లెట్ బైక్ ను గెలుచుకున్నారు.పల్సర్ బైక్ ను సూర్యాపేటకు చెందిన సూర్య గెలుపొందారు.ఈ సందర్భంగా వారికి నిర్వాహకులు అభినందనలు తెలిపి వాహనాలను అందజేశారు.నిర్వాహకులు అంతటి అనిల్ మాట్లాడుతూ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.గౌరవ సలహాదారులు కౌన్సిలర్ బైరు శైలేందర్, బిఆర్ఎస్ నాయకులు అసంతుల దుర్గాప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,మాజీ ఎంపిటిసి సీతారాములు,వినయ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని సాయి భవితకు ఆర్యవైశ్య మహాసభ ఆర్థిక చేయూత

కళాశాల ఫీజు కోసం రూ.20,216 అందజేత

విద్యార్థుల ఉన్నత చదువులకు అండగా నిలవడమే లక్ష్యం

నడిగూడెం, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి:

విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో నడిగూడెం మండల ఆర్యవైశ్య మహాసభ ముందుకు వచ్చి విద్యార్థిని సాయి భవితకు ఆర్థిక సహాయం అందించింది. మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన జల్ల వెంకన్న కుమార్తె సాయి భవిత కళాశాల ఫీజు నిమిత్తం రూ.20,216 ఆర్థిక సహాయాన్ని గురువారం ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకూడదనే సంకల్పంతో ఈ సహాయం అందించినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. సమాజంలోని అవసరమైన వారికి, ముఖ్యంగా విద్యార్థులకు అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. విద్యకు ప్రోత్సాహం అందించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అరవపల్లి హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి వందనపు చంద్రమోహన్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ సహాయ కార్యదర్శి చెన్నూరు వెంకటేశ్వర్లు, చల్లా అశోక్ కుమార్, చిత్తలూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



వాయిల సింగారంలో ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు పేదల పక్షాన నిలిచి నిరంకుశ పాలనను ఎదిరించిన పోరాట యోధుడు పండుగ సాయన్న..

అనంతగిరి, అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసరావు పండుగ సాయన్న సేవలను, పోరాట స్ఫూర్తిని కొనియాడారు.ఈ సందర్భంగా సర్పంచ్ నందిగామ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పండుగ సాయన్న తెలంగాణ రాబిన్‌హుడ్‌గా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ఆనాటి దొరలు, దేశ్‌ముఖ్‌లు, అధికారులు, సంపన్నుల దోపిడీకి వ్యతిరేకంగా నిలిచి, వారి నుంచి సంపదను తీసుకొని పేదలకు పంచిన వ్యక్తిగా ఆయన ప్రజల్లో గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కేవలం ధనవంతుల నుంచి సంపదను తీసుకొని పేదలకు పంచడమే కాకుండా, ఆనాటి నిరంకుశ నిజాం పాలనలోని అధికారులను ప్రశ్నించి, వారి అన్యాయాలను ఎదిరించిన ధైర్యశాలి పండుగ సాయన్న అని కొనియాడారు. అంతేకాకుండా, తనదైన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా సరికొత్త



బహుజన రాజ్య స్థాపనకు ప్రయత్నించిన పోరాట యోధుడిగా పండుగ సాయన్న చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. ఆయన జీవితం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ సైదులు, కంటు కృష్ణయ్య, పోతురాజు శ్రీను, పిట్టల శ్రీను, గుండ్లపల్లి శంకర్, జొన్నలగడ్డ నవీన్, మధు, తుంగం గోపి, ఆల్లి కొండయ్య, కంటు సైదులు తదితరులు, యువ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి పెరిక కుల సంఘం అండ

- యర్రంశెట్టి ఉపేందర్ దంపతులకు రూ.62,500 ఆర్థిక సాయం అందజేత
- భాధిత కుటుంబానికి పెరకకుల సంఘం అండగా ఉంటుంది
- పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు
- సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షులు బందు శ్రీధర్ బాబు.



సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):

అగ్నిప్రమాదంలో కిరాణా దుకాణం పూర్తిగా కాలిపోయి తీవ్ర ఆర్థిక నష్టానికి గురైన సూర్యాపేటకు చెందిన పెరిక కులబంధువు యర్రంశెట్టి ఉపేందర్ దంపతులకు పెరిక కుల సంఘం అండగా నిలిచింది.బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ రూ.62,500 ఆర్థిక సహాయాన్ని అందజేసింది.తెలంగాణ రాష్ట్ర పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు,సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షుడు బందు శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఈ సహాయాన్ని అందించారు.ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఉపేందర్‌కు చెందిన కిరాణా దుకాణం కాలిపోవడంతో భారీ నష్టం వాటిల్లింది.పండుగ సమయంలో చోటుచేసుకున్న ఈ ఘటనతో కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం తెలుసుకున్న పెరిక కుల సంఘం నాయకులు స్పందించి,బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు.బాధిత దంపతులను పరామర్శించి,వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,అగ్నిప్రమాదంలో నష్టపోయిన ఉపేందర్ కుటుంబాన్ని ఆదుకోవడం అభినందనీయమన్నారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించే అవకాశం ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి,పరిహారం అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.సూర్యాపేట జిల్లా పెరిక కుల



సంఘం అధ్యక్షుడు బందు శ్రీధర్ బాబు మాట్లాడుతూ,ఉపేందర్ కుటుంబానికి జిల్లా పెరిక కుల సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కష్టకాలంలో కులబంధువులను ఆదుకోవడం,బాధిత కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించడం సంఘం ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.సూర్యాపేట జిల్లా సంఘంతో పాటు పట్టణ సంఘం కూడా సత్వరంగా స్పందించి సంఘ సభ్యుల ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేయడం ఐక్యతకు నిదర్శనమని అన్నారు.బాధిత కుటుంబం తిరిగి కోలుకొని వ్యాపారాన్ని పునఃప్రారంభించుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోదాడ పెరిక హాస్టల్ అధ్యక్షుడు హసనాబాద రాజేష్,జిల్లా గౌరవ అధ్యక్షుడు రామినేని సత్యనారాయణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు దొంగరి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిలి వెంకటనారాయణ, జిల్లా కోశాధికారి ఎర్రంశెట్టి సైదయ్య, పట్టణ గౌరవాధ్యక్షుడు బంధు వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నెమ్మని నాగేశ్వరరావు, బెక్కం వెంకటేశ్వర్లు, రాందేని ఆదినారాయణ, జిల్లా నాయకులు తొగరు మల్లికార్జున్, ప్రముఖ రియల్టర్ యర్రంశెట్టి ఉపేందర్, నెమ్మని వెంకటేశ్వర్లు, యరంశెట్టి ఉపేందర్, బుస్సా వీరయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి పోతురాజు నరసయ్య, పట్టణ అసోసియేట్ అధ్యక్షుడు ఎర్రంశెట్టి రామలింగయ్య, కోకాపేట భవన నిర్మాణ కమిటీ సభ్యుడు తిపిరిశెట్టి రాజు, ధర్మపురం సర్పంచ్ దొంగరి లింగస్వామి, పట్టణ సలహాదారు అంకతి వెంకన్న, పట్టణ కుల సంఘ ప్రముఖులు పిన్నేని మల్లికార్జున్, పిన్నేని శోభన్ బాబు, కొనకంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ ను డీ కొట్టిన ట్రాక్టర్, ఒకరు మృతి

మాడుగులపల్లి: అక్టోబర్ 22:(ప్రజా జ్యోతి):-



చెరువుపల్లి గ్రామం నుండి మాడుగులపల్లి కి మోటార్ సైకిల్ పై వెళుతుండగా ట్రాక్టర్ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యి ఆసుపత్రిలో చేర్పించిన కొన్ని గంటల్లోనే మరణించిన ఘటన మాడుగులపల్లి మండలంలో చెరువుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది పూర్తి వివరాల్లోకి వెళ్ళగా గురువారం మధ్యాహ్నం సుమారు 3:00గంటల సమయంలో మద్దెల అంజలి భర్త: జానయ్య, వయస్సు: 35 ఏళ్లు, కులం: ఎస్సీ (మాల), వృత్తి: కూలీ మద్గులపల్లి నుండి చెరువుపల్లి గ్రామం తన కుమార్తె సంధ్యతో కలిసి, టీవీఎస్ స్కూటీ రిజిస్ట్రేషన్ నం. టిజి 05బిఎ 3245 పై చెరువుపల్లి నుండి మాద్గులపల్లి వెళ్తున్నారు. వారు అక్కడి నుండి బయలుదేరి ఎరుకల బండ' ప్రాంతానికి చేరుకున్నప్పుడు, అదే గ్రామం నుండి మాద్గులపల్లి వైపు వస్తున్న ఇటికాల శ్రీనివాస్ రెడ్డి తన ట్రాక్టర్ ను అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి, మద్దెల అంజలి నడుపుతున్న స్కూటీని ఓవర్ టేక్ చేసే క్రమంలో ఢీకొట్టారు. దీనివల్ల మద్దెల అంజలి స్కూటీ ట్రాక్టర్ టైరు కింద పడిపోగా ఆమెకు తీవ్ర రక్తస్రావంతో కూడిన గాయాలయ్యాయి. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం 'సురక్ష' ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినప్పటికీ, దురదృష్టవశాత్తూ ఆమె మరణించారు. ఆ తర్వాత, ఆమె మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మాద్గులపల్లి యస్.ఐ. సురేశ్ యాదవ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం

వేములపల్లి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):

వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన యాడవెల్లి రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి అన్నారు.రమేష్ మృతి విషయం తెలుసుకున్న ఆయన, ఎన్ఎస్‌బీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కేపీపీఎస్ రాష్ట్ర నాయకుడు రెముడాల పరశురాములు, రెముడాల భిక్షం, శ్రీకాంత్, తిరుమలేష్, అరవింద్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు జేరిపోతుల యాదగిరితో పాటు పలువురు పాల్గొన్నారు.





రామ్‌కో సిమెంట్స్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):

విజయదశమి పర్వదిన వేడుకల సందర్భంగా మంగళవారం రాత్రి జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల జిల్లా పరిషత్ కార్యాలయం వేదికగా నిర్వహించిన శమీ పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు రామ్ కో సిమెంట్స్ వారిచే ప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దాతలుగా ముందుకు వచ్చిన జిల్లా ఆదికృత డీలర్ తల్లాడ వెంకటేశ్వర్లు, రామ్ కో గ్రూప్ మేనేజర్ శివ ప్రసాద్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా దసరా ఉత్సవాలకు వచ్చే భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.ఈ విజయదశమి ఉత్సవాలలో పాల్గొన్న అతిథులు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తదితరులు రామ్ కో సిమెంట్స్ నిర్వహకులను అభినందించారు.

బోయిని రాములమ్మ మృతి పట్ల సంతాపం కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందజేసిన బీఎన్ గౌడ్

రామన్నపేట, అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)

మునిపంపుల గ్రామానికి చెందిన బోయిని రాములమ్మ ఇటీవల మృతి చెందడం బాధాకరమని బీఎన్ గౌడ్ తెలిపారు. విషయం తెలుసుకున్న ఆయన రాములమ్మ అంతిమ కార్యక్రమాల నిమిత్తం మరియు వారి కుటుంబ అత్యవసరాల కోసం పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీఎన్ గౌడ్ మాట్లాడుతూ, రాములమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న వారికి తమ వంతు సాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రచ్చ రమేష్, ఉయ్యాల సైదులు, మామిండ్ల ప్రవీణ్, పిల్ల స్వామి, పుట్టల మహేష్, గట్టు నరేష్, గట్టు మచ్చగిరి, జోగుల సాయి, చెరుకు మల్లేష్, చెరుకు రవికుమార్, వనం నరేష్, కునూరు ఉపేందర్, మేకల ప్రకాష్, ఆకుల రమేష్ మరియు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



విద్యుత్తు సమస్యల పరిష్కారానికి కృషి రైతులతో మాట్లాడుతున్న సీఈ బాలస్వామి

రామన్నపేట అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)



విద్యుత్తు సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తున్నట్లు సీఈ బాలస్వామి అన్నారు.మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో గురువారం వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులు ఐలాపురం,చంద్రమోళితో మాట్లాడారు సమస్యల ఏమైనా ఉన్నాయా ,విద్యుత్ సరఫరా, పంటల



కోతలపై ఆరాతీశారు.ఎలినీనో ప్రభావంతో ఏర్పడుతున్న ప్రతికూల పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధిక నీటి అవసరం ఉన్న వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని దీనివల్ల భూగర్భ జలాల వినియోగాన్ని తగ్గించడంతోపాటు వ్యవసాయ విద్యుత్ వినియోగాన్ని ఆదా చేయవచ్చని రైతులకు వివరించారు. సరఫరాలో అంతరాయం లేకుండా రైతులకు విద్యుత్ అందించాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించడం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవిఏ ట్రాన్స్ఫార్మర్ ను ఆయన ప్రారంభించారు. ఆయన వెంట డీఈ. డి.మల్లిఖార్జున్ , ఏడిఈ. కే.శ్రీకాంత్, ఏఈలు యం.కోటేశ్వరరావు, జి. నరసింహ,గ్రామ సర్పంచ్ యం.మల్లారెడ్డి ,ఉపసర్పంచ్ ఐలయ్య వార్డు సభ్యులు , కాంట్రాక్టర్ జి.రాంరెడ్డి సిబ్బంది యం.నటరాజ్, టి.అశోక్, కే.శ్రీనివాస్ రెడ్డి కే.సత్తిరెడ్డి , యం.సురేష్ , యం యాదగిరి , ఎండి.చాంద్ పాల్గొన్నారు.

కక్కిరేణిలో ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు



రామన్నపేట అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోనికక్కిరేణి గ్రామంలో మత్స్య పారిశ్రామిక శ్రామిక సంఘం ఆధ్వర్యంలో ఈరోజు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జీవితాన్ని, సేవలను స్మరించుకుంటూ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు చిల్ల ఆంజనేయులు సంగం జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం సభలోపాల్గొని వారు మాట్లాడుతూ, పండుగ సాయన్న ముదిరాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి, సంఘ ఐక్యతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చిల్ల మధురవేణి సురేష్, పాల్గొని తమ సందేశాన్ని అందించారు. మత్స్యకారుల సంక్షేమం, సంఘ అభివృద్ధి, సామాజిక ఐక్యతకు సంబంధించిన అంశాలపై వారు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమా శంకర్ , సొసైటీ కార్యదర్శి అంకిరెడ్డి రాములు, సొసైటీ ఉపాధ్యక్షులు మెట్టు మధు, డైరెక్టర్లు చిల్ల అశోక్, అంకిరెడ్డి ఉపేందర్, కోట సత్తయ్య, చిల్ల రఘుపతి, అంకిరెడ్డి మధురవేణి,సొసైటీ సభ్యులు దుడ్డు రాములు, గుండు రమేష్, అంకిరెడ్డి నరసింహ, చింతకాయల వీరయ్య, చిల్ల నరసింహ, చిల్ల నరేష్, శంకరయ్య, యాదగిరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.పండుగ సాయన్న ముదిరాజ్ గారి జయంతి వేడుకల్లో సంఘ నాయకులు, సభ్యులకూ పండ్లు బిస్కెట్లు,పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం పాల్గొని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

పేదల పక్షాన పోరాడిన యోధుడు పండుగ సాయన్న..

దోపిడీని ఎదిరించి ప్రజల గుండెల్లో నిలిచిన వీరుడు..

పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం..

- మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



నల్లగొండ, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):

పేదలు, అణగారిన వర్గాల పక్షాన నిలిచి, భూస్వాములు, దొరల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు పండుగ సాయన్న అని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.గురువారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పండుగ సాయన్న జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్, మున్సిపల్ కమిషనర్ బి. పంశీకృష్ణ, కార్పొరేటర్లు, సిబ్బందితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మేయర్ మాట్లాడుతూ..జానపద కథనాల్లో పండుగ సాయన్నను 'తెలంగాణ రాబిన్ హుడ్'గా అభివర్ణిస్తారని తెలిపారు. సంపన్న వర్గాల దోపిడీని ఎదిరిస్తూ, పేదలు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన ప్రజావీరుడిగా ఆయనకు గుర్తింపు ఉందన్నారు. మహనీయుల ఆశయాలు, త్యాగాలను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాసేవ వంటి విలువలను ఆచరిస్తూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి వనరులపై ఆడిట్ నిర్వహించాలి..

ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా నీటి పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించాలి..

- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల్లో అందుబాటులో ఉన్న నీటి వనరులు, నీటి నిల్వలపై తక్షణమే ఆడిట్ నిర్వహించి నివేదికలు







సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధి కారులను ఆదేశించారు. నీటిని పొదుపుగా వినియోగించడంతోపాటు, నీటి సంరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.గురువారం కలెక్టరేట్‌లో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే వానాకాలం వరకు నీటిని జాగ్రత్తగా వినియోగించాలని, తాగునీటి పైపులైన్లలో లీకేజీలను అరికట్టాలని సూచించారు. నీటి వృథా లేని గ్రామాలు, ప్రాంతాలను గుర్తించి వాటిని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ సతీష్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం, నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వరరావు, డీపీఓ తరుణ్ చక్రవర్తి, ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనగణనను పకడ్బందీగా నిర్వహించాలి..

40 రకాల వివరాల సేకరణ.. ప్రజలు సహకరించాలి..

జిల్లా, డివిజనల్, ఛార్జ్ అధికారులకు రెండు రోజుల శిక్షణ..

అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

నల్లగొండ, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):





జనగణనలో ఎలాంటి తప్పులు దొర్లకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో జనగణనపై జిల్లా, డివిజనల్, ఛార్జ్ అధికారులకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లా డారు... 2027 జనవరి 10 నుంచి 24 వరకు స్వీయ గణన, జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు క్షేత్రస్థాయి జనగణన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటి నుంచి 40 రకాల వివరాలను సేకరిస్తారని, ప్రజలు సరైన సమాచారం అందించి వారికి సహకరించాలని కోరారు. మార్చి 1 నుంచి 5 వరకు పునఃపరిశీలన ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీఆర్వో దశరథ్, సీపీఓ శ్రీనివాస్ నాయక్, శిక్షకులు ఏ. వినయ్, గీత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు..

బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం సాయన్న చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం..

కలెక్టరేట్‌లో ఘనంగా జయంతి వేడుకలు..

చిత్రపటానికి నివాళులర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్.

నల్లగొండ, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):





బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను గురువారం నల్లగొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. దశరథ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పండుగ సాయన్న చేసిన సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు సంజీవ, ఎ. సంజీవయ్య, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, సోమ మల్లయ్య, లక్ష్మీనారాయణ, రమణ ముదిరాజ్, పి. శ్రీనివాస్, ఎన్. సత్యనారాయణ, మిర్యాలగూడ ఏబీసీడీఓ పి. ఎస్తేర్, హాస్టల్ సంక్షేమ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలి..

- సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

- ఎల్‌నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి..

- పత్తి కొనుగోళ్లలో జాప్యం.. తూకంలో తేడాలు ఉండకూడదు..

- తక్కువ నీటితో పండే పంటలు సాగు చేయాలి.. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్







సీసీఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):

పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం మునుగోడు సమీపంలోని సల్సార్ బాలాజీ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పత్తి నాణ్యత, తేమ శాతం, తూకం, ధరలు, స్లాట్ బుకింగ్ వివరాలను పరిశీలించారు. రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, కొనుగోళ్లలో ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా చూడాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రానున్న యాసంగిలో నీటి లభ్యతను బట్టి రైతులు జొన్నలు, సజ్జలు, కూరగాయలు, పుచ్చకాయలు, మినుములు, కుసుమ, ఆముదం వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. సమిష్టి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల అధికారులను ఆదేశించారు.రైతులకు సబ్సిడీపై విత్తనాలు, బిందు, తుంపర సేద్య పరికరాలు అందించడంతోపాటు, పంటల నిల్వకు సహకార సంఘాల గోదాములను సిద్ధం చేయాలని సూచించారు. పంట కోత అనంతరం రైతులు ఇబ్బందులు పడకుండా మార్కెటింగ్ అనుసంధానం, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, మార్కెటింగ్ శాఖ ఏడీ ఛాయాదేవి, డీసీఓ మమత,

ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు..

12వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లో పూలమాలలు వేసి నివాళులర్పించిన కమాండెంట్ బి. రామకృష్ణ.

నల్గొండ రూరల్ , అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):

పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని గురువారం అన్నేపర్తిలోని 12వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ బి. రామకృష్ణ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ధైర్యసాహసాలను, పోరాట స్ఫూర్తిని, ప్రజల కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ ఎల్. నాగేశ్వర్ రావు, అసిస్టెంట్ కమాండెంట్లు నర్సింగ్ వెంకన్న, కె. మహేందర్, అడ్మిని(స్టేటివ్ ఆఫీసర్ దయాకర్, యూనిట్ మెడికల్ ఆఫీసర్ ఆర్. శ్రీమిలా దేవి, వితిన్ గౌతమ్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

